

# యువ దాంపత్యంలో నవ చైతన్యం

వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

"సరూ! ఓ సరోజాదేవిగారూ!"

"వస్తున్నా! వస్తున్నానండీ."

"వచ్చావూ! రా! మరీ ఇంత సేపయితే ఎలా? నే వచ్చేసరికల్లా ముస్తాబయి ఎదురుచూస్తూ ఉండాలి! తెల్సిందా?"

"తెల్సింది!"

"ఏమిటి తెల్సింది?"

"మీరు చెప్పింది, నేను విన్నదీ!"

"అయితే ఈ శుభ సందర్భంలో ఒక్క చిన్న...!"

"........."

"అబ్బ! ఎంత తియ్యగా ఉంది! మొన్న మనిద్దరం షాపుకు వెళ్ళి కొనుక్కొచ్చామే రెండు వందలు పెట్టి, ఆ పూలి పూలి చీరకట్టుకుని... మాచింగ్ బ్లౌజు వేసుకుని ... మేకప్ పూర్తిచేసు

కాని ... పదినిమిషాల్లో రడీ అవ్వ కారులో బంగారు కొట్టుకెళ్ళి రవ్వల నెక్లెస్‌కు ఆర్డరిచ్చి వద్దాం ఆ తర్వాత డీలక్స్‌లో సినిమా ! అటునుంచటే వెళ్ళి హోటల్లో భోంచేసి వద్దాం ఇంటికొచ్చిన తర్వాత ఐహుమతిగా ఏమివ్వాలో తెలుసుగా ?"

"తెలియదు !"

"తెలియదు పాపం! నాటీ గర్ల్ !"

"........."

"ఏం సరూ ! రడీ అయినట్లేనా?"

"ఓ !"

"అయితే పద మరి!"

స్టీరింగ్‌ముందు కూర్చుని పక్కన కూర్చున్న అందాలరాశి సరోజ భుజం మీద చెయ్యివేసి కారు స్టార్టుచేశాడు మోహన్ అనుకున్న కార్యక్రమాలన్నీ పూర్తిచేసి వచ్చేసరికి రాత్రి పదిన్న రయింది కారు గారేజిలో పెట్టి లోనికి వచ్చారిరువురూ

"ఏం సరూ ! ఇవ్వాళ చాలా ఆనం దంగా గడిచింది గదూ !"

"ఊఁ !"

"సినిమా చాలా బాగుంది గదూ !"

"అవును "

"అందులో హీరో హీరోయిన్నిలాగే నలిపి నలిపి చేశాడు గదూ !"

"........."

"ఏం సరూ మాట్లాడవ్ ! ఆనంద పారవశ్యమా ?"

"........."

"ఎవరూ మన ఆనందాని కంత రాయం కలిగించకూడదనేగా ! స్తోమ తుండీగూడా - నౌకర్లు చాకర్లు లేకుండా గడుపుతున్నాం ! వాళ్ళుంటే అన్నిటికీ అడ్డమే ! ఏమంటావ్ ?"

"మీరు చెప్పేదాన్ని కాదనలేదను కుంటాను "

"చాలా రాత్రయింది, ఆ లైటు వళ్ళు పొగరణుచు మనలోని కోర్కెలన్నీ వెలుగుతోందది !"

మౌనంగా అతను చెప్పింది చేసింది సరోజ

మరికొన్ని క్షణాలలో వారి పడక గదిలో మధురమైన శ్వాసలు !!

*   *   *

"సరోజా ! సరోజా !"

"వచ్చే ! వచ్చే !"

"నీకో వార్త చెపుతాను వింటం నీ ధర్మం !"


"అలాగే "

"నేను నువ్వనుకునేటంతటి మంచివాణ్ణి కాదు ! సరోజా కాదు ! ఏమంటావ్ ?"

"కొత్త వార్త వింటున్నాను !"

"వార్తకాదు వార్తలు అను ! ఇంకా చాలా చెప్పబోతున్నాను ! అందులో మొదటిది—ఇటు చూడు దీన్నేమంటారో తెలుసా."

"ఇదివరకు తెలియకపోయినా




ఇప్పుడు చూసి తెలుసుకోగలశక్తి ఉంది నాకు !"

''వెరీ గుడ్ ! అయితే ఇది 'విస్కీ బాటిల్' అని గ్రహించావన్నమాట. దీన్నేం చేస్తారో తెలుసా ?"

"అదిగూడా వివరంగా మీరే చెపుతా రనుకుంటాను."

"ఎస్. గ్లాసుల్లో దీన్నిపోసి సోడా కలిపి ఐసుముక్కలువేసి ...జీడిపప్పో, మిక్చరో తింటూ కొంచెం కొంచెం తాగు తారు. అలా తాగుతుంటే ఎలా ఉంటుందో తెలుసా !''

"నాకు తెలియదని మీకు తెలుసు ననే భావిస్తున్నాను. మీకూ తెలియదని ఇన్నాళ్లూ పొరపడ్డానని ఇవ్వాళే తెలుసు కుంటున్నాను !"

"ఈ విషయంలో కాస్త నీ సహాయం కావాలి. చేస్తావా సరోజా ?"

"........''

''అంటే నిన్నుగూడా తాగమని నేనంటానని నవ్వూహించుకుంటు న్నావా ? నేను ఫూల్‌ను కాదు సరోజా! ఫూల్‌ను గాదు. చెడిపోయిన మంచి వాణ్ణి ! ఆఁ ! ఇంతకీ చేస్తావా హెల్ప్ చెయ్యవా ?''

''మీ అర్ధాంగిని ! కొన్ని కొన్ని విషయాలలో నా యిష్టా యిష్టాలతో ప్రమేయంలేకుండా ప్రవర్తించాల్సి ఉంటుంది. చెప్పండి ! ఏంచెయ్యాలో ? నేను తాగనక్కర్లేదని మీరే అన్నా రుగా !''

"ఏంలేదు సరోజా !"

"ఈ విస్కీని ఈ నాలుగు గ్లాసుల్లో పోసి కాస్త అందిస్తే చాలు.''

''ఓస్ ! యింతేగదా ! ఈమాత్రం సహాయానికి మీరింత ఇదవుతారెం

దుకూ ? అంతేగాదు, ఒకవేళ ఈ సీసా లోని విస్కీ అంతా అయిపోయినా మీకు నిషా తల కెక్కకపోతే నేనే వెళ్ళి మరో బాటిల్ పట్టుకొస్తాను సరేనా ?"

"థాంక్యూ - సరోజా ! థాంక్యూ ! భార్యంటే ఇలా ఉండాలి ! భర్త కన్ని విధాలా సహకరిస్తూ నిజంగా నువ్వంటే నేను గర్వపడుతున్నాను ! బై ది బై ! నాలుగు గ్లాసుల్లో పొయ్యమంటున్నారు ఎవరెవరికి ? అని అడగలేదే సరోజా ! తోచలేదా ?

"తోచక కాదు ; మీరే చెపుతారు గదా అనే మీ మీద నమ్మకంతో !"

"ఫైన్ ! యూ అర్ కరెక్ట్ ! మిగతా మూడు గ్లాసులు నా ఫ్రెండ్స్ కోసం. వాళ్లెలాంటి ఫ్రెండ్స్ అని అడుగు సరోజా ! చెపుతాను !"

"ఇవన్నీ అడక్కుండానే చెప్పిన మీకు అవిగూడా అడక్కుండానే చెప్పే ప్రేమ నాపై మీకుండి ఉంటుందను కుంటాను !"

"ఆల్ రైట్ ? అలాగేకానీ ! అలాగే ! చెప్పేస్తున్నా ! ఆ ఫ్రెండ్స్ ఎవరో ... ! ముగ్గురికీ మూడు రకాల ప్రత్యేకతలున్నాయ్ !"

"అన్ని ప్రత్యేకతలున్న ఫ్రెండ్సును కలిగిన మీ అదృష్టం కొనియాడ దగ్గది !"

"అవును సరోజా ! నువ్వు చెప్పింది అక్షరాలా నిజం ! మొదటి ఫ్రెండు అందంలో ! రెండో ఫ్రెండు ఆనందంలో ! మూడో ఫ్రెండు వెర్రెక్కించటంలో సిద్ధహస్తులు ! వారి పేర్లు తెలుసుకోవాలనిపించటంలేదా సరోజా నీకు ?"

"అనిపిస్తోంది ! చాలావరకు అర్థ మవుతోంది గూడాను విషయం "

"యూ ఆర్ రియల్లీ మార్వెలస్ ! ఆ ఫ్రెండ్సు, పేర్లు మిస్ కామిని ! జూలీ, అండ్ బేగం ! వాళ్ళనెలా రిసీవ్ చేసుకుంటావో సరోజా ? తిడ తావా కొడతావా ?"

"నిక్షేపంలా రిసీవ్ చేసుకుంటాను ! ఎదురెళ్ళి ఆప్యాయంగా కౌగలించు కుని...మా వారి మానస చోరులారా ! రండి ? రండి ! అంటూ నడుంమీద చెయ్యేసి నడిపించుకొస్తా నొక్క క్కర్తీ "

"ఆ తర్వాత.. !"

"కిచెన్‌లో కెళ్ళి గాస్ స్టౌవ్ వెలి గించి ఓ పదినిమిషాల్లో చక్కటి వంట కాలు చేసి పట్టుకొస్తాను."

"బ్రేవో ! తర్వాత."

"వారి ముగ్గురి మధ్య మిమ్మల్ని పూలరంగడిలా కూర్చోబెట్టి వండినవి నైస్‌గా వడ్డిస్తాను "

"నైస్ నైస్ ! తర్వాత. త్వరగా చెప్పు. వళ్ళు వేడెక్కుతోంది !"

"ఇంకా వేడెక్కేందుకు విస్కీ గ్లాసుల్లో పోసి యిస్తాను !"



''అదయిన తర్వాత ?''

'అరె! ఆ మాత్రం మర్చిపోతానా! మధువయిన తర్వాత మగువ కావాలిగా మీ మగరాయులకు! అందులో మీరు ముగ్గురు కావాలనకుంటాను మరి వారిని మీ కప్పగించి.''

అదేమిటి సరూ! వారి పొందు విందులా ఉండేమాట నిజమేగానీ... మధ్య మధ్యలో మందులా నువ్వు లేక పోతే ఎలా ?''

"వద్దు లెండి! మందు వికటిస్తుం దేమో!"

''దట్సాల్‌రైట్! ఈ రాత్రంతా వాళ్ళ ముగ్గురి బిగి కౌగిలిలోనే కరిగి పోనీ...! ఏరీ! ఇంకా రావటంలేదు వాళ్ళు వెయిట్ చేస్తుండు! పది నిము

షాట్లో పిలుచుకొస్తాను కార్లో వెళ్ళి నువ్వుమాత్రం ఫుల్‌గా కోపరేట్ చెయ్యాలి సుమా !"

"తప్పకుండా !"

గాలిలో తేలిపోతున్నట్లుగా సంతోషం చిందిసే ముఖంతో బయటి కెళ్ళి పోయాడు మోహన్ అతను తీసుకు రాబోయే అతిధులకోసం ఎదురుచూసే సరోజ ముఖం నిబ్బరంగా ఉంది ఆమె మస్తిష్కంలో ఏయే ఆలోచనలు తిరుగాడుతున్నాయో ముఖం చూసి ఎవరూ చెప్పలేరు !

మరి కొంచెంసేపట్లో దిగాలు ముఖం వేసుకుని తిరిగి వచ్చాడు మోహన్ ప్రశ్నార్థకంగా చూస్తున్న సరోజతో,

"వాళ్ళు రాలేదు సరోజా ! పచ్చి మోసం చేశారు !"

"అరె ! ఏం జరిగింది ? పాపం !"

"నాకన్నా ధనవంతుడొకడు వాళ్లని ముందే బుక్ చేసుకున్నాట్ట నాకా విషయం ముందుగా చెప్పలేదు వాళ్ళు!"

"వెరీ సారీ !"

"సారీ ఎందుకు ! ఇంకో అమ్మాయిని తెచ్చుకుంటాను ! వాళ్ళు ముగ్గురూ కలిసినా తన కాలిగోటికి పోలనటువంటమ్మాయిని తెచ్చుకుంటాను అసలా అమ్మాయి పర్మనెంటుగా నా డిస్పోజల్‌లోనే ఉందనుకో ! నీకేమన్నా అభ్యంతరమా ?"

"అభ్యంతరమో కాదో ఈపాటికి మీరు గ్రహించే ఉండాలే !"

"ఆల్‌రైట్ ! అయితే తెచ్చేసుకుంటున్నా!'' అంటూ గబగబా వెళ్ళి వీధి తలుపులు మూసేసాడు మోహన్

"మరచిపోయారేమో ! ఆ అమ్మాయిని తెచ్చుకోండి, సేవలు చేస్తానన్నాగా !"


"ఇదిగో ! ఇదే ! ఆ అమ్మాయి !" అంటూ రెండుచేతుల్తో బలంగా సరోజను చుట్టేశాడు మోహన్ ముద్దులు కురిపించేశాడు బుగ్గలనిండా. ఇందాకటినుంచి నిబ్బరంగా ఉన్న సరోజకు ఇప్పుడు అబ్బురంగా ఉంది

"ఏవిటండీ ? ఇదంతా" అంది మెల్లగా

"భార్యామణిగారికో చిన్న పరీక్ష ! అయితే దాన్లో దేవిగారు బ్రహ్మాండంగా నెగ్గారు ! అందుకే అందుకోండి మా జేజేలు !" అంటూ నుదురు చుంబించాడు ప్రేమగా

"సర్‌ప్రైజుతో చచ్చిపోతున్నాను, అసలు విషయం చెబుదురూ!''

"ఏంలేదు స్వీట్ హార్ట్ ! సాధారణంగా ఆడవాళ్ళు సంతోషంలో పొంగిపోయి ... సంతాపంలో కుంగిపోయి ... సంసారాన్ని కలతలమయం చేసుకుంటారని నా మిత్రులు వాదించుకుంటుంటే విన్నాను దాన్ని నీ మీద 'ఎక్స్పెరిమెంటు' చెయ్యాలనిపిం



చిందీ. వేశాను! మొన్నరోజు సంతోష సందర్భంలోనూ ఇవాళ్టి సంచలనం సన్నివేశంలోనూ నువ్వు పాటించిన నిగ్రహం నిబ్బరం శ్లాఘనీయం! విస్కీ తాగటం పరస్త్రీల వళ్లో పరవశించటం అనేవి నేను కల్పించిన గాథలు. వైన్స్‌షాపువాడు నా చిన్ననాటి క్లాసుమేటు. వాడి సహాయంతో ఆ బాటిల్ తెచ్చాను. రేపు పొద్దునే ఇచ్చేయాలి! తీపి రుచిని చేదు రుచిని సమానంగా గ్రహించగల శ్రీమతికి కించిత్ మనస్తాపం కలిగిస్తే...అందుకు క్షంతవ్యుణ్ణి! దాని కారణంగా ఈ రాత్రికి శిక్షించగూడదు సుమా! ఈ ఏకైక పత్నీవ్రతుణ్ణి!" అని ముగించాడు మోహన్.

ఆమె ముఖంలో అలవోకగా మెరిసిపడే ఆనందం చూసి తబ్బిబ్బయిన మోహన్ - తన్మయత్వంతో లైటు ఆర్పేశాడు.

